# ముగ్గుల పోటీల్లో మల్లారెడ్డి సందడి

## - బిఆర్ఎస్ నేత ఆకిటి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



ప్రజాజ్యోతి
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 11 జనవరి 2026
www.prajajyothinews.com



## మియాపూర్ మక్త మహబూబ్ పేట్ అక్రమణాలపై

# హైడ్రా అధికారుల చర్యలు

శేరిలింగంపల్లి, జనవరి 10 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్ పరిధిలో మక్త మహబూబ్ పెట్ లో సర్వేనెబర్ 44 లో ఆక్రమించిన ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు చర్యలు చేపట్టి సర్వే నంబర్ చుట్టుతా పెన్సింగ్ నిర్మించారు. ఈ స్థలంపై గత కొన్నాళ్లుగా వివాదాలు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేశారని తెలం గాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సబ్ రిజిస్టర్ ని అప్పుడే సస్పెండ్ చేశారు. అంతేకాకుండా సబ్ రిజిస్టర్ పై పీడీ యాక్ట్ చేయాలని ఆయన ఆదేశించినట్లు వినికిడి. ఇదే సర్వే నంబర్ ప్రభుత్వ భూమి కబ్జాకు గురి అవుతున్నట్లు హైడ్రా అధికారులకు ప్రజావాణికి గతంలో కూడా ఫిర్యాదులు వచ్చాయని వారు తెలిపారు. ముక్త మహబూబ్ పేట్ సర్వేనెంబర్ 44 లోని ప్రభుత్వ భూమికి సంబం ధించి అక్రమ రిజిస్ట్రేషన్ లతో సంబంధిత సబ్ రిజిస్టార్ పై సస్పెన్షన్ వివరాలు 9లో..



# సదా కేశవ రెడ్డి నివాసంలో ఎంపీ ఈటల రాజేందర్ మర్యాదపూర్వక భేటీ

బోయిన్పల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి):మల్కాజ్గిరి లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ తాడు బంద్ లోని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు సదా కేశవ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు మాచెరల శ్రీనివాస్, చింతల మాణిక్య రెడ్డి,ఎటిక దయ, రాము, మహేష్, అశోక్ గౌడ్‌తో పాటు ఎస్‌కేఆర్ టీమ్ సభ్యులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సికింద్రా బాద్ కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి,

వివరాలు 3లో..

## మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే శ్రీగణేష్

వివరాలు4లో..





## భావి తరాలకు మన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహనా కల్పించాలి: - ఎమ్మెల్యే గాంధీ

పండుగలు అనేవి మన నాగరికతకు పట్టుకొమ్మలు కార్పొరేటర్ హమీద్ పటేల్

వివరాలు4లో..

## శంషాబాద్ లో యువకుడు దారుణ హత్య

- మెడ పై బలమైన గాయాలు
- మృతుడు తమిళనాడు రాష్ట్రానికి చెందిన నారాయణస్వామిగా గుర్తింపు
- కేసు నమోదు దర్యాప్తు చేస్తున్న ఆర్జీఐఏ పోలీసులు



వివరాలు7లో..

# మిస్టరీగా మారిన వ్యక్తి అదృశ్యం... ఏడాది గడిచినా దొరకని ఆచూకీ

### - బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో ఘటన



**బాలానగర్, జనవరి 10 (ప్రజా జ్యోతి)** :స్వగ్రామానికి వెళ్లేందుకు ఇంటి నుంచి బయలుదేరిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలానగర్ సీఐ నర్సింహారాజు తెలిపిన వివరాల ప్రకారం.. సుచిత్ర, బాలానగర్ పరిధిలోని బ్యాంక్ కాలనీలో నివసించే అల్వకొండ ప్రకాష్ (60) తన భార్య పద్మతో కలిసి మెదక్ జిల్లాలో ఉన్న తమ స్వగ్రామానికి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో డిసెంబర్ 10, 2024 ఆదివారం రాత్రి ఇద్దరూ కలిసి ఆటోలో బాలానగర్‌లోని ఐడీపీఎల్ బస్టాప్‌కు చేరుకున్నారు. బస్టాప్ వద్దకు చేరుకున్న తర్వాత ప్రకాష్ తన భార్య పద్మను రాత్రి కావడంతో ఇంటికి తిరిగి వెళ్లిపోవాలని సూచించాడు. పద్మ, ప్రకాష్ బస్సు ఎక్కి వెళ్ళిపోతారని భావించి, వారు వచ్చిన ఆటోలోనే ఇంటికి తిరిగి వెళ్లిపోయింది. అయితే, డిసెంబర్ 12 మంగళవారం నాడు పద్మ స్వగ్రామానికి వెళ్లగా, తన భర్త ప్రకాష్ అక్కడికి చేరుకోలేదని తెలిసింది. దీంతో ఆందోళన చెందిన ఆమె చుట్టుపక్కల వారిని, బంధువులను సంప్రదించినా ప్రకాష్ ఆచూకీ లభించలేదు. ఈ విషయంపై బాలానగర్ ఇన్‌స్పెక్టర్ నర్సింహారాజును సంప్రదించగా పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అల్వకొండ ప్రకాష్ అదృశ్యంపై మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు సీఐ తెలిపారు. బస్టాప్ వద్ద ప్రకాష్ చివరిసారిగా కనిపించినందున ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జనవరి 10 (ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ పరిధిలోని మధుర నగర్ వాసులు సి. రాజ్య లక్ష్మ గత కొన్నిరోజుల ుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్తోమత లేక కుటుంబ సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సంప్ర దించగా వెంటనే స్పందించి గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,00,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 2,00,000/- (రెండు లక్షల రూపాయలు ) సిఎంఆర్ఎఫ్-లోక్ మంజూరి పత్రాలను బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదిరెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రావు, ప్రశాంత్ రెడ్డి, కొలన్ విక్రమ్ రెడ్డి, నవీన్ కుమార్, రాజ్ సుర పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి నగల అపాహరణపై వివరాలు అడిగి తెలుసుకున్న బండి రమేష్

**కూకట్ పల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి డివిజన్ సర్దార్ పటేల్ నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నగలు ఇటీవల అపహరణకు గురైన సంగతి తెలిసిందే. ఈ విషయమై టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి శనివారం ఆలయాన్ని సందర్శించారు. చోరీ జరిగిన తీరుపై అసోసియేషన్ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూజారులు రమేష్ కి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహింపచేశారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సూరజ్ తివారి, లక్ష్మయ్య, సాయిబాబా చౌదరి, కుక్కల రమేష్, రాజు ముదిరాజ్, గంధం రాజు, కొప్పిశెట్టి దినేష్, పిడికిలి గోపాల్ చౌదరి, మధు, రాజు పటేల్, కిట్టు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి పై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలి

### - కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన శేర్లింగంపల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు



**కూకట్ పల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి పై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా. వ్యాఖ్యలను ఖండించి, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటివి కొనసాగితే రాష్ట్రవ్యాప్త ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాకీర్ షరీఫ్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డి.నిఖిల్, నరేష్ నాయక్, మధు, ఇంతియాజ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్ సామ్యూల్, రాకేష్, తరుణ్, నరేష్, తౌసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల్లో మల్లారెడ్డి సందడి

### - బిఆర్ఎస్ నేత ఆకిటి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**మేడ్చల్, జనవరి 10 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం జిహెచ్ఎంసి పూడూరు - కిష్టాపూర్ డివిజన్ కెఎల్ఆర్ లో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆకిటి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి పండగ ముగ్గుల పోటీ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యుడు మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ముగ్గుల పోటీని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మల్లారెడ్డి ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలను సరదాగా పలకరించారు. వారితోపాటు స్వయంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి ముగ్గులు వేసి హడావిడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి మేడ్చల్ ప్రజలు నీటి, విద్యుత్ సమస్యతో అవస్థలు పడుతున్నారని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా రూ. 43 కోట్లతో సపరేట్ నీటి రిజర్వాయర్ ను ఏర్పాటు చేసి నీటి సమస్య లేకుండా పాలన అందించామని చెప్పుకొచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో మేడ్చల్ జిల్లాలోని ఎల్లంపేట్, అలియాబాద్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీల్లో ఎవరి దమ్ము ఎంతుందో చూసుకుందామని ఎమ్మెల్యే మల్లారెడ్డి సవాల్ విసిరారు. అదేవిధంగా ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన





మహిళలకు నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్ యాదవ్, బాబు యాదవ్, మహిళా నాయకులు, యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు..

## బాలానగర్ రెడ్డి సంక్షమ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



బాలానగర్, జనవరి 10 (ప్రజా జ్యోతి) :బాలానగర్ రెడ్డి సంక్షమ సంఘం ఆధ్వర్యంలో శనివారం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగిం ది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా బాలానగర్ రెడ్డి సంక్షమ సంఘం అధ్యక్షులు దొంతిరి సోమిరెడ్డి, జనరల్ సెక్రటరీ వంగాల వీరేందర్ రెడ్డి, కోశాధికారి ఇనుగాల మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే రెడ్డి సంఘం సీనియర్ సభ్యులు డి. శంకర్ రెడ్డి, పి. మనోహర్ రెడ్డి, కె. విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు, సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు సం ఘం చేపడుతున్న సంక్షమ కార్యక్రమాలను ప్రశంసిస్తూ, నూతన సంవత్సరం అందరికీ శుభప్రదంగా ఉండాలని ఆకాంక్షంచారు.

# బడంపేట్ లాడ్స్ స్కూల్లో అంబరాన్నినంటిన సంక్రాంతి సంబరాలు







**బాలాపూర్ డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి)** బడంగ్ పేట్ లాడ్స్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు. అంబరాన్నంటాయి. విద్యార్థులు, ఉపాధ్యా యులు, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో పాఠశాల ప్రాంగణం ఒక పల్లెటూరిని తలపించింది. విద్యార్థుల హరిదాసు, బసవన్న గోదాదేవిగా, అన్నపూర్ణగా,రైతులుగా, వివిధ రకాల వృత్తుల వేషధా రణతో కోడి పందెల పోటీ, గంగిరెద్దుల ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రంగురంగుల ముగ్గులు, గాలిపటాలు, బోగి మంటలు,బొమ్మల కొలువు,పొంగలి సందడితో పాఠశాల అంతా కోలాహలంగా మారింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సంక్రాంతి పాటలకు ఆనంద కేరింతలతో పాఠశాల ఆవరణమంతా అల రించింది. ఈ కార్యక్రమానికి లాడ్స్ పాఠశాల సంస్థల చైర్మెన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ, అన్ని పండుగలు తిథి ఆధారంగా జరుపుకుంటే సంక్రాంతి పండగ మాత్రం సూర్య గమనం ఆధారంగా జరుపుకుంటారని మన పురాణాలు చెబుతున్నా యిన్నారు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించినప్పుడు జరుపుకునే పండుగ మకర సంక్రాంతి అన్నారు. ఈ సమయంలో రైతు పండించిన పంట లకు లాబాధయకం చేతికి వచ్చి ఆనందంతో ఉంటాడు కాబట్టి దీన్ని రైతుల పండుగ అంటా ఓరన్నారు . విద్యార్థులకు పండుగ విశిష్టతను తెలియజేస్తూ భోగి రోజున భోగి పం డ్లు పోస్తూ విద్యార్థులలో అజ్ఞానం అనే అంధకారం భోగిమంటల్లో కాలిపోయి. జ్ఞానం అనే జ్యోతి పొంగలిలా పొంగాలని ఆశయాలు గాలిపటంలా ఎత్తుకు ఎదగాలని వారి జీవితం ఆయురారోగ్యాలతో రంగురంగుల రంగవల్లిలా ఉండాలని పండుగ గొప్పతనాన్ని తెలియజేశారు. విద్యార్థులకు చిన్నతనం నుండే మన సంస్కృతి పట్ల గౌరవం పెంచాలని తల్లిదండ్రులను వారు కోరారు. అనంతరం కార్యక్రమ నిర్వహకులను పేరుపేరునా అభినందించారు. విద్యార్థుల సృజనాత్మకతను, వారి ప్రదర్శనలను మెచ్చుకుంటూ, ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరగడానికి సహకరించిన తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, పాఠశాల ప్రిన్సిపల్ రామిడి సంతోష్, పాఠశాల ఇంచార్జ రేఖ సాగర్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు టెంపుల్ చైర్మన్ నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సమక్షంలో శనివారం కూకట్ పల్లి లోని కాంగ్రెస్ పార్టీ శ్రీ హేమ దుర్గ భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరజ్ తివారి, కుక్కల రమేష్, రాజు ముదిరాజ్, కిట్టు ,రాజ్ పటేల్, నర్సింగ్ రావు, వరహాల స్వామి, అస్లాం, గంధం రాజు, కొప్పిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ పుట్టినరోజు వేడుకలు



**కూకట్ పల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి) :**యువ కెరటం, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ జన్మదిన శుభసందర్భంగా అల్విన్ కాలనీ డివిజన్ కార్యాలయంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లతో కలిసి కేక్ కట్ చేసి యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్లోని జగద్గురు శ్రీ రవిదాస్ మహారాజ్ మందిరంలో సమగర మొచి సంగం సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్ లోని శ్రీ రాజేశ్వరి ఓల్డేజ్ హోం లో కాలనీ వాసుల ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన ప్రతిఒక్కరికి పేరుపేరునా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీ ర్యాలీతో జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువ నాయకుడు కిషోర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జనవరి 10 (ప్రజా జ్యోతి)** మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు గౌరవ పెద్దలు మైనంపల్లి హనుమంతరావు జన్మదిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరు కిషోర్ రెడ్డి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలతో కలిసి మైనంపల్లి హనుమంతరావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ సాదు యాదవ్ మాజీ సర్పంచ్ కావాలి గణేష్ సాల్మన్ రాజ్ శ్రీశైలం యాదవ్ మహేందర్ రెడ్డి నాయకులు యువత అధ్యక్షలు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది

## ఐలేష్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ నరసింహ యాదవ్



**బోయిన్ పల్లి, జనవరి (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ అంజయ్య నగర్ నివాసి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ శనివారం ఐలేష్ను శాలువాతో సన్మాని ంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షంచారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోచయ్య, 119 డివిజన్ బిసి సెల్ జనరల్ సెక్రెటరీ పిట్ల రాజు, సూరి, మధు తదితర సీనియర్ నాయకులు పాల్గొని ఐలేష్కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సదా కేశవ రెడ్డి నివాసంలో ఎంపీ ఈటల రాజేందర్ మర్యాదపూర్వక భేటీ

**బోయిన్పల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి):**మల్కాజ్గిరి లోక్సభ నియోజకవర్గానికి చెందిన పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ తాడు బంద్ లోని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు సదా కేశవ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు మాచెరల శ్రీనివాస్, చింతల మాణిక్య రెడ్డి,ఎటిక దయ, రాము, మహేష్, అశోక్ గౌడ్తో పాటు ఎస్కేఆర్ టీమ్ సభ్యులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షమం, ప్రజా సమస్యల పరిష్కారం మౌలిక సదుపాయాల మెరుగుదలపై సార్థక చర్చ జరిగింది. కంటోన్మెంట్ ప్రజల శ్రేయస్సు కోసం సమిష్టిగా కృషి చేయాలనే నిబద్ధతను ఈ సమావేశం ప్రతిబింబించింది.



# భావి తరాలకు మన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహనా కల్పించాలి: ఎమ్మెల్యే గాంధీ

## పండుగలు అనేవి మన నాగరికతకు పట్టుకొమ్మలు కార్పొరేటర్ హమీద్ పటేల్



**శేరిలింగంపల్లి, జనవరి 10 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి కొండాపూర్ డివిజన్,రాఘవేంద్ర నగర్ కాలనీలో,సంస్కృతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వారి నిర్వహణలో సంక్రాంతి ముగ్గులు పోటీ,వారి స్కూల్ పిల్లలచే వివిధ రకాల సాంస్కృతిక వేశాధారణలు,ఆటపాటలు,సంక్రాంతి పండుగకు సంబందించిన వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పిఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ,కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ హాజరయ్యారు. సంస్కృతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మంగళరాపు లక్ష్మణ్, డైరెక్టర్ భవాని,ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ విచ్చేసిన అతిధులకు ఘన స్వాగతం పలికారు. వీరితో బాటుగా డా. చల్లా గీత,చాంద్ పాషా,బాలింగ్ గౌతమ్ గౌడ్, ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, సురేందర్ రెడ్డి, స్కూల్ పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ... అందరికి ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే రోజును మకర సంక్రాంతి అని, మన పండుగలు, సంప్రదాయాలు అనేవి మన తెలుగు సంస్కృతికి ఆనవాళ్లు అని అన్నారు.సంక్రాంతి పండుగ అనేది ప్రతి ఒక్కరికి ఇష్టమైన పండుగ అని, పిల్లాపాపలతో,పాడిపంటలతో ఇంటిల్లాపాది సంతోషంగా జరుపుకోవటం,కొత్త అల్లుడిని రాచ మర్యాదలతో చూసుకోవటం ఈ సంక్రాంతి పండుగ యొక్క ప్రత్యేకత అని అన్నారు. ముచ్చటగా మూడు రోజులు అయిన భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు మన తెలుగు వారి ఇంట ప్రత్యేక పండుగలుగా నిలిచాయని అన్నారు. పట్నం వదిలి పల్లెకు పోయి సొంత ఊరిని, ఊరి మనుషులతో కలసి, సంబురంగా జరుపుకోవటం,అలాగే చనిపోయిన పూర్వికులను స్మరించుకోని, వారి కోసం వివిధ కర్మ క్రియలు నిర్వహించటం జరుగుతుందని అన్నారు. పిల్లలకు భోగి పండ్లు పోయటం, ఊర్లల్లో భోగి మంటలు వేయటం,హరిదాసులు సంకీర్తనలు,ఏ వీధులు చూసిన రంగు వల్లులతో ముగ్గులు సంక్రాంతి పండుగ యొక్క ప్రత్యేకతలు అని అన్నారు. పట్నంలో ఉన్నా, పల్లెలో ఉన్నా సంతోషంగా ఈ సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షంచారు.

# సకల సంతోషాల పండగే సంక్రాంతి : అనిల్ కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,జనవరి 10 (ప్రజాజ్యోతి):** విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టను తెలియజేస్తూ, మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా శ్రీ చైతన్య కళాశాల ఆవరణంలో సత్యనారాయణ సేవ సమితి సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎన్ఎస్ యు ఐ నిర్వహించిన ముగ్గుల పోటీలో కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... విద్యార్థులపై చదువు ఒత్తిడి లేకుండా క్రీడాలవైపు కూడా ప్రోత్సహించాలని సూచించారు. సమాజంలో విద్యా ఒక్కటే మన గౌరవాన్ని, వ్యక్తిత్వాన్ని నిలబెడుతుందని తెలిపారు.మన సాంప్రదాయాలను పాటిస్తూ సమాజంలో పెద్దల పట్ల నడుచుకోవాలని, ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచిస్తున్నట్లు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రులకు మంచి పేరు తేవడం వాళ్ల మన తెలంగాణ కీర్తిని పెంచాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఎన్ ఎస్ యు ఐ విభాగం అధ్యక్షుడు చంద్ర మౌలి, సహకరించిన శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందన బహుమతితో పాటు మొదటి ఐదు ఉత్తమ ముగ్గులకు ఆర్దిక పారితోషకం అందజేశారు అనిల్ కుమార్ యాదవ్.ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు సాహితి, మహేష్, పూర్వ 106 డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ సామెల్ కార్తీక్, విద్యార్థి నాయకులు లవన్, వినయ్,ఇమ్రాన్,జగదీష్, దిలీప్,ఆజాం, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# హైదర్ నగర్ టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడిగా గండ్రాతి పుల్లయ్య పటేల్ నియామకం

**కూకట్ పల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోగల మంజీరా వాటర్ కార్యాలయం వద్ద హైదర్ నగర్ టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకు న్నారు. హైదర్ నగర్ టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడు గా గండ్రాతి పుల్లయ్య పటేల్, ఉపాధ్యక్షుడిగా వెంకటేష్ యాదవ్, కార్యదర్శిగా కుల్ల సోమయ్య పటేల్, కోశాధికారిగా గుద్దేటి వెంకన్నపటేల్, జాయింట్ సెక్రటరీగా ప్రశాంత్ రెడ్డి, గుద్దేటి అశోక్, జనరల్ సెక్రెటరీగా తూడి జానయ్య, యాదవ్, రమేష్, సలహాదారులుగా బి నరేష్ వై ప్రభాకర్ రెడ్డి, ఆర్గనైజర్లుగా బోయిని మహిపాల్, ఉపేందర్ లు నియమకమ య్యారు. అనంతరం హైదర్ నగర్ టాటా మ్యాజిక్ యూనియన్ నూతన అధ్యక్షుడు గండ్రాతి పుల్లయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అధ్యక్షుడి పదవి బాధ్యతలు అప్పగించినందుకు మీ నమ్మకం వమ్ము చేయకుండా ఆటో యూనియన్ సభ్యులందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అధ్యక్షుడిగా ఎన్నుకున్న ఆటో యూనియన్ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



## ధర్మబిక్షం వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలంగాణ బహుజన విప్లవ వీరుడు సాయుధ పోరాట యోధుడు ప్రజల మనిషి బొమ్మగాని ధర్మం బిక్షం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ ఎల్బీనగర్ ఇన్చార్జి మధు యాష్కి గౌడ్ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల మనిషి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు స్వతంత్ర సమరయోధుడు అయిన బొమ్మగాని ధర్మభిక్షం విగ్ర హం నా ఎల్బీనగర్ నియోజకవర్గం లో ఆవిష్కరించడం శుభః పరిణామం అని అన్నారు ధర్మ బిక్షం మూడుసార్లు ఎమ్మెల్యే రెండుసార్లు ఎంపీగా వివిధ నియోజ కవర్గాల్లో గెలిచిన మహనీయుడని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్ర్మంలో పాల్గొన్నవారు వేముల కొండల గౌడ్ నక్కెర కంటి శ్రీనివాస్ గౌడ్ బోయ ఎపల్లి లింగస్వామి తోడుపునూరి సత్య గౌడ్ సందిల నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షులుగా మాదగారి సుగ్రీవుడు( 143 )




**కుత్బుల్లాపూర్ జనవరి 10 (ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షులుగా మాదగారి సుగ్రీవుడు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా, మహాదేవపురం లోని ప్రజా జ్వాల కార్యాలయంలో పలువురు జర్నలిస్ట్ మిత్రులు ఆయనను శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ, ప్రజాసేవ పట్ల ఆయనకు ఉన్న అంకితభావం, నాయకత్వ లక్షణాలు నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. మాదగారి సుగ్రీవుడు మాట్లాడుతూ, తనపై చూపిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు 60వ జన్మదిన వేడుకలు శనివారం ఆయన స్వగ్రామమైన మెదక్ జిల్లా కొర్విపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హాజరై మైనంపల్లి హన్మంతరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, ప్రజాసేవలో ముందుండాలని మనసారా ఆకాంక్షంచారు.జన్మదిన వేడుకలు ఉత్సాహంగా, అభిమానుల సందడితో ఘనంగా జరిగాయి.

## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం

### - హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయకుమార్



**శేరిలింగంపల్లి,జనవరి 10 (ప్రజాజ్యోతి):** హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్న ప్రసాద భోజన కార్యక్రమం 166 పూర్తి చేసుకుంది.166 వ శనివారం అన్మదాన కార్యక్రమంలో సుమారు 2900 వేల మంది పాల్గొన్నారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం చేపడుతున్న అన్నదానం కార్యక్రమం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. నిత్యం పనులు చేసుకుంటూ జీవనం గడిపే తమకు ప్రతి వారం ఉచిత భోజనం అందజేయడం పట్ల హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



**సికింద్రాబాద్/బోయిన్ పల్లి, జనవరి10. (ప్రజా జ్యోతి):** అమ్ముగూడ--మౌలాలి గేట్ క్యాబిన్ మధ్య వినాయక నగర్ రైల్వే గేట్ సమీపంలో రైలు ఢీకొని సుమారు 50--55 ఏళ్ల గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.వెనుక నుండి వచ్చే రైలును గమనించకుండా పట్టాల పక్కన నడుస్తుం డగా ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు ఆధారాలు లభించలేదు.మృతుడి వివరాలు తెలిసిన వారు సికింద్రాబాద్ రైల్వే పోలీసులను సంప్రదించాలని పోలీసులు కోరారు.

## సంక్రాంతి రద్దీకి సికింద్రాబాద్‌లో ఆర్పిఎఫ్ ప్రత్యేక చర్యలు



**సికింద్రాబాద్/బోయిన్ పల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి):**రాబోయే సంక్రాంతి పండుగ నేపథ్యంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ విస్తృత భద్రతా చర్యలు చేపట్టింది.భారీ రద్దీ ఉన్న రైళ్లకు క్యూలైన్ విధానం అమలు చేస్తూ, ప్రయాణికులు క్రమబద్ధంగా ఎక్కేందుకు ఏర్పాట్లు చేసింది. ఫుట్ ఓవర్ బ్రిడ్జులు, ప్రవేశ--నిష్క్రమణ ద్వారాలు, టికెట్ కౌంటర్లు, వెయిటింగ్ హాళ్ల వద్ద అదనపు ఆర్ పి ఎఫ్ సిబ్బంది ను మోహరించారు. జి ఆర్ పి, హోంగార్డులు కూడా సున్నిత ప్రాంతాల్లో విధులు నిర్వహించనున్నారు.ప్రయాణికుల సౌకర్యార్థం ప్లాట్‌ఫామ్ నెం.1 మరియు 10 వద్ద హెల్ప్‌లైన్ బూత్‌లు ఏర్పాటు చేసి, రైళ్ల సమాచారం, ప్రత్యేక రైళ్ల వివరాలు అందించనున్నారు. రద్దీ నియంత్రణ కోసం సుమారు 1,750--2,000 మందికి సామర్థ్యం గల నాలుగు హోల్డింగ్ ఏరియాలు సిద్ధం చేశారు.భద్రతా పరంగా హోల్డింగ్ ఏరియాలు, ప్లాట్‌ఫామ్‌లలో అదనపు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి 24 గంటల పర్యవేక్షణ చేపట్టారు. టికెట్ ఉన్న ప్రయాణికులకే స్టేషన్, ప్లాట్‌ఫామ్‌లలోకి అనుమతి ఇస్తూ కఠిన యాక్సెస్ కంట్రోల్ అమలు చేస్తున్నారు.అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు అప్రమత్తంగా ఉంటాయని, స్థానిక పోలీసు శాఖతో సమన్వయంతో శాంతిభద్రతలు కాపాడుతామని తెలిపారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా... తస్మాత్ జాగ్రత్త ..!

### ఇదే అదునుగా దొంగలు తమ చేతివాటాన్ని చూపిస్తారు
### చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపడతాం
### ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను తమతో పాటే తీసుకెళ్లాలి
### జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం



**కూకట్ పల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి) :** సంక్రాంతి పండుగకు సెలవులు రావడంతో ఊరికి వెళ్తున్నారా... అయితే తస్మాత్ జాగ్రత్త ఇంట్లో ఎవరు లేని సమయంలో దొంగలు తమ చేతివాటాన్ని చూపిస్తారని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఊరికి వెళ్లాలని జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం ప్రజలకు పలు సూచనలు చేశారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు సైబరాబాద్ పోలీసులు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

**సంక్రాంతికి ఊరెళ్లే వారికి జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం సూచనలు..**

సైబరాబాద్ కమిషనరేట్ లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించామని, ప్రజలు కూడా తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. బీరువా, లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షతం. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివిలు (షాయోమీ వంటి కంపెనీలు తక్కువ ధరకే) ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వెలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ గోద్రెజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది. తాళం వేయడం కంటే గోద్రెజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా? లేరా? అనేది తెలియదు. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి.
దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని సీఐ వెంకటేశం తెలిపారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ నెంబర్ 871266329, 8712663221, స్టేషన్ హౌస్ ఆఫీసర్ నెంబర్ 8172663230 లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## శస్త్రచికిత్సలతో నలుగురి జీవితాలకు కేర్ హాస్పిటల్స్ వెలుగు

### -ప్రమాదాల్లో గాయపడిన చేతులు, కాళ్లకు అత్యాధునిక శస్త్రచికిత్సలు



**హైదరాబాద్, జనవరి 10 (ప్రజా జ్యోతి) :** కేర్ హాస్పిటల్స్, బంజారా హిల్స్‌లో నలుగురు రోగుల చేతులు, కాళ్లను కాపాడిన అరుదైన లింబ్ సాల్వేజ్ విజయగాథలను జాతీయ రహదారి భద్రతా దినోత్సవం(11 జనవరి) పురస్కరిం చుకొని వెలుగులోకి తీసుకొచ్చారు. సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్స్ వైద్యుడు డా.అజయ్ కుమార్ పరుచూరి నాయకత్వంలో అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న నాలుగు చేతులు, కాళ్లను ఇలిజారోవ్ లింబ్ రీకన్స్ ట్రక్షన్ విధానంతో విజయవం తంగా కాపాడినట్లు కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజూ నాయర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ హైదరా బాద్‌కు చెందిన 33 ఏళ్ల ఎన్.నీలిమా దేవి రోడ్డు ప్రమాదంలో తీవ్రమైన ఓపెన్ ఫ్రాక్చర్‌కు గురయ్యారని తెలిపారు. దీర్ఘకాల చికిత్స, బోన్ గ్రాఫ్టింగ్‌తో ఎముక పూర్తిగా కలిసిపోయి నీలిమా మళ్లీ స్వయంగా నడవగలిగే స్థితికి చేరుకున్నట్లు తెలిపారు. ఇంకొక కేసులో హైదరాబాద్‌కు చెందిన 52 ఏళ్ల డి.వెంకటేశ్వర రెడ్డి కదులుతున్న రైలు నుంచి పడిపోవడంతో తీవ్రంగా మట్టి, మలినాలతో నిండిన ఓపెన్ ఫ్రాక్చర్ ఏర్పడిందని, అత్యవసరంగా ఇలిజారోవ్ ఫిక్సేషన్ చేయడం ద్వారా క్రమంగా ఎముక మానిపించి శాశ్వత వికలాంగతను తప్పించినట్లు తెలిపారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ యువకుడు పరిశ్రమ ప్రమాదంలో కాలిన గాయాలు, అనేక ఎముకల విరుగుడులతో తీవ్రంగా గాయపడ్డాడు. దశలవారీగా ఇలిజారోవ్ విధానంతో చికిత్స చేసి, ఇన్‌ఫెక్షన్‌ను నియంత్రించి, ఎముకలు కలిపి, 6 సెంటీమీటర్ల లింబ్ లెంగ్త్ పెంపు కూడా విజయవంతంగా చేయగా అతడు మళ్లీ సరిగా నడవగలిగే స్థితికి చేరుకున్నాడని తెలిపారు. నాలుగో కేసులో ఖమ్మం జిల్లా చెందిన 51 ఏళ్ల సిహెచ్.లక్ష్మణ్ బైక్ ప్రమాదంలో తీవ్రమైన ఓపెన్ ఫ్రాక్చర్‌తో పాటు రక్తనాళాలకు గాయాల పాలయ్యాడని, ఇలిజారోవ్ ఫిక్సేషన్, బోన్ గ్రాఫ్టింగ్, క్రమబద్ధమైన రిహాబిలిటేషన్‌తో చికిత్స చేసి మళ్లీ స్వతంత్రంగా నడిచేలా చేశామన్నారు.

## తెలంగాణ రాష్ట్ర జనసేన అధ్యక్షుడు నేమూరి శంకర్ గౌడ్ కీలక నిర్ణయం

### రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో జనసేన పార్టీ పోటీకి సిద్ధం
### రాష్ట్ర కీలక నేతలు, కార్యకర్తలతో దేశానిర్దేశం

**కూకట్ పల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర జనసేన అధ్యక్షుడు నేమూరి శంకర్ గౌడ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలతో పాటు జిహెచ్ఎంసి ఎన్నికల్లో కూడా జనసేన పార్టీ పోటీకి సిద్ధంగా ఉందని ఈ మేరకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. శనివారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అధ్యక్షతన రాష్ట్ర కీలక నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి దేశానిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే అడక్ కమిటీలను ఏర్పాటు చేశామని రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీలో చేరే నేతలను కీలక నాయకులను ఏ విధంగా చేర్చుకోవాలని అంశం పైన ఈ కమిటీ నేతలు చర్చించి వారిని పార్టీలోకి తీసుకొని వస్తారని అన్నారు. పోటీ చేసే విషయంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీ లు కలిసి పోటీ చేసే అంశాన్ని పైన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకుంటారని అన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై ప్రశ్నించే విధంగా పార్టీని తయారు చేస్తున్నామని అన్నారు.



# కాంక్రీట్ మిల్లర్లకు పోలీసులు ఆర్టీవోల నుంచి సమస్య రాకుండా చూస్తాం

**కాంక్రీట్ మిల్లర్ లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయ నిర్మాణంకు కృషి**

**-----రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**

**శంషాబాద్ లో జరిగిన రాష్ట్ర కాంక్రీట్ మిల్లర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్, జనవరి 10 (ప్రజా జ్యోతి)** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంక్రీట్ మిల్లర్లను ఆర్టీవోలు, ట్రాఫిక్ పోలీసులు అడ్డుకోకుండా స్పష్టమైన ఆదేశాలు ప్రభుత్వం చేపిచ్చేలా బాధ్యత తీసుకుంటున్నానని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ క్రీడల మంత్రివర్యులు వాకిటి శ్రీహరి కాంక్రీట్ మిల్లర్ అసోసియేషన్కు హామీ ఇచ్చారు. రాష్ట్ర కాంక్రీట్ మిల్లర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రంగారెడ్డి జిల్లా షంషాబాద్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి వాకిటి శ్రీహరి, విశిష్ట అతిథిగా ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు.అనంతరం అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరిం చడంతోపాటు, ఇటీవల అకాల మరణం పొందిన ఇద్దరు మిల్లర్ మిత్రుల కుటుంబాలకు లక్ష చొప్పున ఆర్థిక సహకారాన్ని అసోసియేషన్ తరపున అందజేసిన చెక్కులను పంపిణీ చేశారు. దీంతోపాటు లేబర్ కార్డులను అసోసియేషన్ ఐడి కార్డులను పంపిణీ చేశారు. మంత్రి ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కాంక్రీట్ మిల్లర్ల విషయంలో స్పష్టమైన జీవోను ఇప్పించడమే కాకుండా, పోలీసులు ఆర్టీవోల నుంచి వేధింపులు లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా నాసిరకం పనులకు వేదికగా మారుతున్న ఆర్ఎంసిల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. కాంక్రీట్ మిల్లర్ లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయం నిర్మాణం కోసం ఖర్చు మొత్తం భరిస్తానని వివరిం చారు. అసోసియేషన్ అధ్యక్షులు వాకిటి నాగరాజు, ప్రధాన కార్యదర్శి గోపాలు మాట్లాడుతూఅబశ్రీశ్రీ పొట్ట కోటి కోసం మహబ ూబ్నగర్ జిల్లా నుంచి వలస వచ్చే 40 ఏళ్లు గా హైదరాబాద్ నగరాభివృద్ధిలో మా శ్రమ ఎంతో ఉందని గుర్తు చేశారు. అసెంబ్లీ పైకప్పులో లీకేజీలు ఏర్పడితే సున్నపు మెటీరియల్ ని స్లాబ్ పై వేసి దాన్ని పటిష్టం చేయడంలో మా మిల్లర్ల పాత్ర ఉందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రివర్యులు తలపెట్టిన న్యూ సిటీలోను మిల్లర్ల పాత్ర ఉంటుందని కానీ ఇటీవల కాలంలో ఆర్టీవోలు, ట్రాఫిక్ పోలీసుల వేధింపులు తీవ్రంగా పెరిగాయని వారి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యల ను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి మిల్లర్లకు మినాయింపు ఇచ్చేలా జీవో తీసుకురా వాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నందకిషోర్ గుప్తా, కాంక్రీ ట్ మిల్లర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వాకిటి నాగరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్, కోశాధికారి శీను యాదవ్,గ్రేట్ హైదరాబాద్ పరిధిలోని కాంక్రీట్ మిల్లర్ లేబర్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జన్ సేవా సంఘ్ రాష్ట్ర కమిటీ సమావేశం

## -భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన

**హైదరాబాద్, జనవరి 10 (ప్రజా జ్యోతి)** : కొత్త, పాత కేంద్ర కమిటీలు, రక్షణ కమిటీ, స్టీరింగ్ కమిటీ, డిపార్ట్మెంటల్ కో-ఆర్డినేటర్ల సంయుక్త సమావేశం జన సేవా సంఘ్ ఎన్నికల ఇన్‌చార్జ్ శ్రీకాంత్ పాండే అధ్యక్షతన నిర్వహించినట్లు జన సేవా సంఘ్ ప్రధాన కార్యదర్శి రాజీవ్ చౌబే ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ అన్ని ఆఫీస్ బేరర్లు తమ పురోగతి నివేదికలు భవిష్యత్తు పని యొక్క రూపురేఖలను అందించాలని అభ్యర్థించారు. సంస్థ యొక్క ప్రేరణ వి.కె.సింగ్, కొత్త కేంద్ర కమిటీలో కొత్త సభ్యులు మాత్రమే ఉంటారని, పాత కేంద్ర కమిటీ నుండి ఎవరూ మిగిలి ఉండరని పేర్కొన్నారు. అవసరమైనప్పుడు రెండు నుండి ఐదు వేల మంది వరకు సంఘటనా స్థలానికి చేరుకునేలా ఉన్నత స్థాయి, ప్రభావవంతమైన వ్యక్తులను ప్రాంతీయ అధ్యక్షులుగా నియమించాలన్నారు. క్రియా శీల సభ్యులు మాత్రమే ఉండే సమస్య పరిష్కార కమిటీకి ఇరవై ఐదు మంది ప్రభావవంతమైన వ్యక్తులను జోడించాలన్నారు. నిష్క్రియాత్మకమైన వారికి విరామం ఇవ్వాలని అన్నారు. ప్రతి నెల నిర్వహించే సమావేశాలను వినీత్ సింగ్, రాజేష్ శర్మ ఐటీ సెల్‌ను పర్యవేక్షస్తారని తెలిపారు. ప్రభావవంతమైన వ్యక్తులను దానిలోకి అనుసంధానిస్తారని తెలిపారు. అవసరమైన ఏ సభ్యునికైనా సహాయం చేయడానికి వారు మైగ్రెంట్ కమిషన్, ముఖ్యమంత్రి సహాయ నిధి గురించి పూర్తి సమాచారాన్ని కూడా అందిస్తారని చెప్పారు. సంస్థ యొక్క ఉత్తమ ప్రయోజనాల దృష్ట్యా నిర్ణయాలు తీసుకోవడానికి స్టీరింగ్ కమిటీ స్వతంత్రంగా ఉంటుందన్నారు. అన్ని కమిటీలు వారి స్వంత విభాగాలను నిర్వహించడానికి స్వతంత్రంగా ఉంటాయని తెలిపారు. సంస్థ ప్రస్తుత అధ్యక్షుడు ఆర్.పి.సింగ్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతుఎ ్నానని, నెక్లెస్ రోడ్‌లో శాశ్వత ఘాట్ నిర్మాణం వీలైనంత త్వరగా పూర్తయ్యేలా కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. సంస్థ పాలక కమిటీ కన్వీనర్ డి.డి.తివారీ పాలక కమిటీ అన్ని కమిటీలను పర్యవేక్షస్తుందని, నెలవారీగా వాటిని సమీక్షస్తుందని పేర్కొన్నారు. అన్ని కమిటీలు చిన్న లక్ష్యలతో పనిచేయాలని ఆయన సూచించారు. సంస్థ కొత్త అధ్యక్షుడు బిశ్వజిత్ సింగ్ ప్రతి నెలా రెండు నుండి మూడు ప్రాంతాలను సందర్శించి, ఆ ప్రాంతాలను బలోపేతం చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కొత్త ప్రధాన కార్యదర్శి ప్రకాష్ చౌదరి సంస్థను ముందుకు తీసుకెళ్లడానికి అన్ని సీనియర్ సభ్యుల నుండి మార్గదర్శకత్వం తీసుకుంటానని పేర్కొన్నారు. సమస్య పరిష్కార కమిటీ కన్వీనర్ పరమానంద్ శర్మ కమిటీని సమర్థవంతంగా బలోపేతం చేస్తానని, దానిని బలోపేతం చేస్తానని, అధ్యక్ష పదవికి సమాజంలోని మేధావిని సంప్రదిస్తానని పేర్కొన్నారు. క్రమశిక్షణా కమిటీ కన్వీనర్ పి.పి.పాండే కమిటీని నిరంతరం పర్యవేక్షస్తానని, ఏదైనా క్రమశిక్షణా రాహిత్యంపై కఠిన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. పోషక కమిటీ కన్వీనర్ వి.డి.చౌబే, పోషక కమిటీకి వీలైనంత ఎక్కువ మంది సభ్యులను జోడిస్తానని పేర్కొన్నారు. మెదక్ జిల్లా ఇన్‌చార్జ్ సురేష్ పండిట్ మెదక్ జిల్లాను బలోపేతం చేస్తానని, వీలైనంత ఎక్కువ మంది సభ్యులను చేర్చుతానని, త్వరలో స్థానిక శాఖను ప్రారంభిస్తానని పేర్కొన్నారు. హైదరాబాద్ క్లబ్ కమిటీ ఏర్పడిన వెంటనే వారు పని ప్రారంభిస్తారని సంస్థ సీనియర్ సభ్యుడు ఎల్.ఎం.చౌదరి పేర్కొన్నారు. సంస్థ సీనియర్ సభ్యుడు కె.డి.చౌబే స్వాతంత్ర్యం ముఖ్యమని, కానీ మనం అన్ని కమిటీలను నిరంతరం పర్యవేక్షంచాలని పేర్కొన్నారు. సంస్థ సీనియర్ సభ్యుడు మొహమ్మద్ మునావర్ కొత్త కేంద్ర కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ, కొత్త కేంద్ర కమిటీ నుండి తాను వైదొలగాలని అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు. బంగ్లాదేశ్‌లో నివసిస్తున్న హిందువుల కోసం అవినీతి రహిత భారతదేశం కోసం, ఆశ్రమాలలో యాచకులకు వసతి కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో గోవింద్ తివారీ, సుశీల్ శ్రీవాస్తవ, సీతారాం ఠాకూర్, మదన్ లాల్ రావల్, కాపీరాజ్ సింగ్, నవీన్ బిహారీ, దినేష్ చౌబే, అశోక్ కుమార్, రాజేష్ శర్మ, సుబోధ్ కుమార్ సింగ్, పాల్గొన్నారు.

# చేవెళ్లలో ఆర్ అండ్ బి డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

**- బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంత్ రెడ్డి**



**చేవెళ్ల జనవరి 10(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఆర్ అండ్ బి (రోడ్లు--భవనాలు) చేవెళ్ల డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంత్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు పాండురంగా రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం వారు ఒక ప్రకటన విడుదల చేశా రు. చేవెళ్ల డివిజన్‌కు సంబంధించిన ఆర్ అండ్ బి కార్యాలయం కొన్నేళ్లుగా హైదరాబాద్‌లోొనసాగుతుండట ంతో స్థానిక ప్రజలకు, ప్రజాప్రతినిధులకు తీవ్ర ఇబ్బం దులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. చేవెళ్లలో డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం రెండేళ్ల క్రితమే రూ.4.50 కోట్లను మంజూరు చేసినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారం భించకపోవడం బాధాకరమన్నారు. అదేవిధంగా చేవెళ్లలోని ఆర్ అండ్ బి అతిది గృ హం శిథిలావస్థకు చేరిన నేపథ్యంలో దాని స్థానంలో కొత్త భవనం నిర్మించేం దుకు మరో రూ.4.50 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిన, ఆ పనులు కూడా చేపట్టకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యనికి నిదర్శనమని విమర్శించారు.ొత్తంగా రూ.9 కోట్ల నిధులు మంజూరై ఉన్నప్పటికీ భవనాలు నిర్మించకపోవడం సిగ్గుచేటు అన్నా రు. నిధులు ఉన్నా ఎందుకు పనులు ప్రారంభించడం లేదో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే ఆర్ అండ్ బి డివిజన్ కార్యాలయం, అతిథి గృహ భవనాల నిర్మాణ పనులను ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, చందు, శ్రీకాంత్ రెడ్డి, గణేష్ జై సింహా రెడ్డి పాల్గొన్నారు.


# సీఐ శ్రీనాథ్ ను కలిసిన ఫోటో వీడియో గ్రాఫర్ ల అసోషియేషన్ సభ్యులు





**శామీర్ పేట్, జనవరి 10(ప్రజాజ్యోతి)** ఇటీవల నూతనంగా ఎన్నికైన ఉమ్మడి శామీర్ పేట్ మండల ఫోటో, వీడియో గ్రాఫర్ల కమిటీ సభ్యులు, అధ్యక్షుడు మామిండ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో శామీర్ పేట్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటైన కమిటికి ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అనంతరం అధ్యక్షుడు మామిండ్ల సత్యనారాయణ మాట్లా డుతూ ఉమ్మడి శామీర్పేట్ మండల కేంద్రంలో సుమారు 100 శ్రీ మంది కుటుంబాలు ఫోటో స్టూడియోలను జీవనాధరంగా పెట్టుకుని ఉపాధి పొందుతు న్నామని తెలిపారు. లక్షల రూపాయలతో విలువైన కెమెరాలు కొనుగోలు చేసి క్వాలిటీ కెమెరాలతో ఫోటోలు తీస్తూ,వినియోగదారులకు తక్కువ ధరలకు అందిస్తు న్నామని అన్నారు. కాగా ఇటీవల పలు జిరాక్స్, కిరాణా షాపుల్లో మొబైల్ ఫోన్ ద్వార పాస్ ఫోటోలు, ఫుల్ ఫోటోలు తీస్తు ప్రింట్ కూడ ఇస్తున్నారని ఆవేదన చెందారు. వాటిని నియంత్రించడానికిమున్సిపల్ అధికారులు, పోలీసులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కనకాల లక్ష్మన్, ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి సాయిబాబాగౌడ్, సహాయ కార్యదర్శి గుండ ్లపల్లి నర్సింహా గౌడ్, కోశాధికారి కమాటి రాజు, ముఖ్య సలహాదారులు అర్విన ప్రసాద్ కట్ట, నక్క మహేందర్ గౌడ్, వల్లపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంగారు కిడ్స్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ రాక్ హిల్స్ ప్రథమ వార్షికోత్సవం

**- ముఖ్య అతిథులుగా గీతా భాస్కర్**





**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** నాగోల్ లోని పీఎంఆర్ కన్వెన్షన్లో లో కంగారు కిడ్స్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ రాక్ హిల్స్ వారు ప్రథమ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించినారు పిల్లల అభ్యాసన, సామాజిక నైపుణ్యాలు, సృజనాత్మకతను ప్రోత్సహించేలా ఏర్పాటు చేసే కార్యక్రమాలు, ఇందులో పాటలు, ఆటలు, కళాప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గీతా భాస్కర్ మాట్లాడుతూ పిల్లలు జీవితంలో సంతోషంగా అడుగుపెట్టడానికి, వారి సంపూర్ణ వికాసానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లల అత్మవిశ్వాసాన్ని వారిలో ఉన్నటువంటి సృజనాత్మకతను జోడించాలని వారు ఈ సందర్భంగా అన్నారు తల్లిదండ్రులకు పిల్లల పురోగతిని చూపించడానికి ఒక వేదికగా ఆటపాటలు ఆడి ఎంతగానో ఆనందపరిచారు అని అన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ లహరి రెడ్డి ప్రిన్సిపల్ ప్రజ్ఞ వాస్తవ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## న్యూ బోయిన్ పల్లి కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్స్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**బోయిన్ పల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి):** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని న్యూ బోయిన పల్లి, వార్డు--1లోని కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్స్ లో జక్కుల మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్ర ్మంలో భాగంగా మహిళల కోసం నిర్వహించిన ముత్యాల ముగ్గు (రంగోలి) పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్సాహంగా సాగిన ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు జక్కుల అమృత పూర్ణ చంద్ర రెడ్డి, జక్కుల రూప మహేశ్వర్ రెడ్డి బహువ ుతులు అందజేశారు. విజేతల వివరాలు:కే. సౌందర్య -- ప్రథమ బహుమతి శ్రీవాణి ద్వితీయ బహుమ తిపావని -- తృతీయ బహుమతిఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, "రంగుల ముగ్గుల్లా ప్రతి ఆడబిడ్డ జీవితం కూడా రంగులవ ుయంగా, ఆనందంగా ఉండాలి" అని ఆకాంక్షంచారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు, స్థానికులు, చిన్నారులకు హృదయపూర్వకంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



# బండ్లగూడ జాగీర్ ను శేరిలింగంపల్లి జోన్లో కలపాలి

**- రాజేంద్రనగర్ జోన్‌లో బండ్లగూడ జాగీర్ ను కలపొద్దు**
**- గ్రేటర్ హైదరాబాద్ లో కాకుండా గ్రేటర్ సైబరాబాద్ లో కలపాలి**
**-బండ్లగూడ జాగీర్ అఖిలపక్ష జేఏసీ**
**- ఎంపీ, ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు వినతి పత్రాలు అందించిన అఖిలపక్ష చేసిన నాయకులు**





**రాజేంద్రనగర్, జనవరి 10 (ప్రజా జ్యోతి)** బండ్లగూడ జాగీర్ ను శేరిలింగంపల్లి జోన్లో కలపాలని బండ్లగూడ జాగిర్ అఖిలపక్ష చేసిన నాయకులు కోరారు. రంగ ఓరెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ను రాజేంద్రనగర్ జోన్ లో కాకుండా శేర్లింగంపల్లి జోన్ లో కలపాలని, అంతేకాకుండా గ్రేటర్ హైదరాబాదులో కాకుండా గ్రేటర్ సైబరాబాద్ లో కలపాలని కోరుతూ శనివారం చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజక వర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డిలకు బండ్లగూడ జాగిరి మున్సిపల్ కార్పొరేషన్ అఖిలపక్ష నాయకులు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష జేఏసీ నాయకులు మాట్లాడుతూ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ను ప్రభుత్వం మొదట ప్రతిపాదించిన విధంగా శేర్లింగంపల్లి జోన్లోనే కలపాలన్నారు. మరోసారి ప్రభుత్వం పునర్విభజనలో భాగంగా బండ్లగూడ జాగీర్ ను రాజేంద్రనగర్ జోన్ లో కనపడని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. రాజేంద్రనగర్ జోన్ లో కలపడం వల్ల బండ్లగూడ జాగీర్ కు తీవ్ర ఇబ్బందులు గురవుతాయని, ఈ ప్రాంత ప్రజలందరూ సైబరాబాద్, శేర్లింగంపల్లి, గచ్చిబౌలి ప్రాంతాలకు దగ్గరగా ఉంటాయని వీరి నిత్యం హాస్పిటల్ గాని, చదువులు గాని, వ్యాపారాలు, రవాణా సౌకర్యం ఈ ప్రాంతంలోనే కొనసాగిస్తారు అన్నారు. ప్రభుత్వం పునర్ ఆలోచించి బండ్లగూడ జాగీర్ ను శేర్లింగంపల్లిలో జోన్ లోనే కలపాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో కాకుండా గ్రేటర్ సైబరాబాద్ లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా బండ్లగూడ జాగీర్ లో దాదాపు 300 కాలనీలు ఉంటాయన్నారు. దీనిలో 1 లక్షకు పైగా ఓటర్లు ఉంటారని, 2 లక్షల పైగా జనాభా ఉంటుందన్నారు. ఇలాంటి ప్రాంతంలో 3 డివిజన్లు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. ఇప్పటికైనా 6 డివిజన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అఖిలపక్ష చేసి నాయకులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో యువకుడు దారుణ హత్య

**- మెడ పై బలమైన గాయాలు**
**-మృతుడు తమిళనాడు రాష్టానికి చెందిన నారాయణస్వామిగా గుర్తింపు**
**- కేసు నమోదు దర్యాప్తు చేస్తున్న ఆర్జీఐఏ పోలీసులు**



**రాజేంద్రనగర్, జనవరి 10 (ప్రజా జ్యోతి)** ఓ యువకుడు మెడపై బలమైన గాయాలతో దారుణ హత్యకు గురైన ఘటన ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలోని శంషాబాద్ మధుర నగర్ కాలనీలో చోటుచేసుకుంది. ఆర్జీఐఏ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం శంషాబాద్ పట్టణంలోని మధుర నగర్ కాలనీలో ఓ యువకుడు చనిపోయి ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. దీంతో క్రైమ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ తన సిబ్బందితో వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్,గాడ్ స్క్వాడ్ ను ఘటన స్థలానికి రప్పించి ఆధారాలను సేకరించారు. మృతి చెందిన వ్యక్తి తమిళనాడు రాష్ట్ర పుడుకొట్టయ్ ప్రాంతానికి చెందిన చిన్నరాసు నారాయణ స్వామి అనే యువకుడిగా గుర్తించామని అన్నారు. మృతి చెందిన వ్యక్తి మెడపై బలమైన గాయాలు ఉన్నాయని అన్నారు. ఘటనా స్థలానికి సమీపంలో పందులు ఎక్కువగా తిరుగుతూ ఉంటాయని, అవి ఏమైనా కరిచాయా, లేదంటే ఎవరైనా దాడి చేసి చంపేశారా అనే విషయం పోస్టుమార్టం రిపోర్టులో తెలుస్తుందని క్రైమ్ ఇన్స్పెక్టర్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## భానుక నర్మద మల్లికార్జున్ జన్మదిన వేడుకలు ఘనంగా

**బోయిన్ పల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ జన్మదినం సందర్భంగా శనివారం పలు సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మొదటిగా తాడు బాండ్ హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆర్.కే. వృద్ధాప్య ఆశ్రమం లో నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని వృద్ధులతో కలిసి ఆనందం పంచుకున్నారు. అలాగే సీతారాంపుర్ లో బానుక నర్మద మల్లికార్జున్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి పాల్గొని, పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహంకాళి జిల్లా ఉపాధ్యక్షులు బి.ఎన్. శ్రీనివాస్, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




# పది సంవత్సరాల్లో ఐదు రెట్లు పెరిగిన లైట్‌హౌస్ పర్యాటకం

### -ఇండియన్ లైట్‌హౌస్ ఫెస్టివల్ 3.0లో కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ వెల్లడి



**ంహైదరాబాద్, జనవరి 10 (ప్రజా జ్యోతి)** : ఇండియన్ లైట్‌హౌస్ ఫెస్టివల్ 3.0 ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా కేంద్ర పోర్టులు, నౌకాయాన, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ విశాఖపట్నం భారత్ సముద్ర వారసత్వానికి, తీర ప్రాంత సంస్కృతికి ప్రతీకగా ఎదిగిందని పేర్కొన్నారు. గత దశాబ్దంలో లైట్‌హౌస్ పర్యాటకం ఐదు రెట్లు పెరిగిందని ఆయన వెల్లడించారు. లైట్‌హౌస్ ఫెస్టివల్ ముగింపు సభలో మాట్లాడిన మంత్రి, ప్రజలు, సంస్కృతి, వారసత్వాన్ని పండుగలా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ ఉత్సవాన్ని నిర్వహించామని చెప్పారు. సాంస్కృతిక ప్రదర్శనలు, స్థానిక హస్తకళలు, సంప్రదాయ వంటకాలు, ఫ్యాషన్ షోలు, రాత్రి లైట్ ఇల్యూమినేషన్లతో ఈ ప్రాంగణం భారత తీర సంస్కృతికి జీవంత రూపంగా మారిందని తెలిపారు. కుటుంబాలు, యువత, కళాకారులు, వ్యాపారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం ఈ వేడుకకు మరింత వైభవం తెచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తొలి లైట్‌హౌస్ మ్యూజియాన్ని విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్నట్లు సోనోవాల్ ప్రకటించారు. సముద్ర విద్య, వారసత్వ సంరక్షణ, పర్యాటక ప్రోత్సాహానికి కేంద్రంగా ఈ మ్యూజియం నిలవనుందని అన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 75 లైట్‌హౌస్‌లను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయగా, మరో 25 లైట్‌హౌస్‌ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో మరిన్ని అనుకూల ప్రాంతాలను గుర్తించనున్నట్లు చెప్పారు. అస్సాంలో బ్రహ్మపుత్ర నది(జాతీయ జలమార్గం–2) వెంట బోగిబీల్, సిల్ఘాట్, పాండు, బిశ్వనాథ్‌ఘాట్‌ల వద్ద నాలుగు కొత్త లైట్‌హౌస్‌లు నిర్మించనున్నట్లు ప్రకటించారు. ఇది అంతర్గత జలమార్గాల భద్రతను మరింత బలోపేతం చేయనుందని తెలిపారు.

# శిల్పారామంలో వారాంతపు సాంస్కృతి కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి,జనవరి 10 (ప్రజాజ్యోతి):** మహాపూర్ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సింగపూర్ నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి కుమారి అమూల్య ఆవంత్స భరతనాట్య ప్రదర్శనఅందరిని అలరించింది. చెన్నై నుండి విచ్చేసిన భరతనాట్య గురువు డాక్టర్ సహన సెల్వ గణేశా, వారి శిష్య బృందం దర్శిని రక్షత, శివాని కళాకారులూ ఆనంద నర్తన గణపతిమ్, నిత్య కళ్యాణి, మాండూ తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ స్పెషల్ క్యాంపులు జిల్లా వ్యవసాయ అధికారి ఉష



**షాబాద్ జనవరి 10(ప్రజాజ్యోతి)** జిల్లా వ్యవసాయ అధికారి ఉష మేడం ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం మన షాబాద్ మండలంలో నాగర్ కుంట, షాబాద్, బోడంపాడు, అంతారం, నాగర్ గూడ, చందనవల్లి గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ స్పెషల్ క్యాంపులు నిర్వహించడం జరిగినది. నాగర్ కుంట గ్రామంలో మండల వ్యవసాయ అధికారి దండెం. విజయచంద్ర సందర్శించి, వ్యవసాయ విస్తరణ అధికారీ ఎ.గాయత్రి తో రైతులకు, పట్టాకల్గిన ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవలని, రైతు రిజిస్ట్రేషన్ నమోదు ద్వారా కేంద్ర – రాష్ట్ర వ్యవసాయ పథకాల లబ్ధి సులభంగా పొందవచ్చు, రైతులకు పిఎం కిసాన్ పథకం సహాయానికి ఫార్మార్ ఐడీ తప్పనిసరి, ఫసల్ బీమా, సబ్సిడీలు, రుణాలు మరియు ఇతర ప్రభుత్వ వ్యవసాయ పథకాలు అందంతా యి రైతులు వీలైనంత త్వరగా మీ సమీప మీసేవ కేంద్రాలు లేదా వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)ని సంప్రదించి రైతు రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగినది. నాగర్ కుంట గ్రామంలో ఉప– సర్పంచి బుగ్గరాములు, రైతులు పాల్గొన్నారు, అదేవిధంగా వివిధ గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు.. శివతేజ, మౌనిక, లిఖిత, గీత, రాజేశ్వరి ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేశారని, అలాగే మండలంలో సొసైటీలు మరియు ప్రైవేట్ డీలర్స్ వద్ద యూరియా అవసరమైన నిల్వలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని, రైతులు యూరియా కోసం ఆధార్, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ తో వచ్చి సొసైటీలు మరియు ప్రైవేట్ డీలర్ల వద్ద తీసుకోవాలని, మండల వ్యవసాయ అధికారి దండెం విజయచంద్ర సూచించారు.

# ఇంటి ముందు వాకిలి ఊడుస్తున్న మహిళ మెడలో నుంచి చైన్ స్నాచింగ్

### చైన్ స్నాచర్ ను వెంబడించి చైన్ పట్టుకున్న బాధితురాలు

### 3 తులాల చైన్ ను కాపాడుకున్న బాధితురాలు

### మరో తులం బంగారు చైన్ తో చైన్ స్నాచర్ పరార్



**రాజేంద్రనగర్, జనవరి 10 (ప్రజా జ్యోతి)** ఇంటి ముందు వాకిలి ఊడుస్తున్న మహిళ మెడలో నుంచి బంగారు పుస్తెలతాడు స్నాచింగ్ చేసిన ఘటన ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ కుమ్మరి బస్తీలో చోటుచేసుకుంది. బాధితురాలు జయమ్మ తెలిపిన వివరాల ప్రకారం కుమ్మరి బస్తీ లోని తన ఇంటి ముందు ఉదయం వాకిలి ఊడుస్తుండగా నడుచుకుంటూ వచ్చిన యువకుడు ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడును లాక్కుని వెళుతుండగా విషయం గమనించిన జయమ్మ బంగారు పుస్తెల తాడును గట్టిగా పట్టుకుంది. పుస్తెలతాడు మొత్తం నాలుగు తులాలు ఉండగా మూడు తులాల పుస్తెలతాడు బాధితురాలు చేత్తోను పట్టుకొని ఉండగా మరో తులం దొంగ చేతిలో పుస్తెలతో పాటు దానికి ఉన్న సుమారు తులం బంగారాన్ని లాక్కొని పారిపోయాడు. సమాచారం అందు కున్న ఆర్జీఐఏ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### - జక్కిడి రఘువీర్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి మెగా ముగ్గుల పోటీ కార్యక్రమంలో భాగంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీ రామా హిల్స్ కాలనీలో ఘనంగా జరిగిం ది.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, రంగురంగుల ముగ్గులతో సంక్రాంతి పండుగ వైభవాన్ని ప్రతిబింబింపజేశారు. మహిళల ఉత్సాహం, సృజనాత్మకత ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాలనీ మహిళలందరికీ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా అత్యంత ఆకర్షణీయంగా ముగ్గులు వేసి, మొదటి ముగ్గురు విజేతలుగా నిలిచిన కీర్తన, జయశ్రీ, దీపిక ట్రస్ట్ తరఫున నగదు బహుమతులు అందజేశారు.అలాగే పోటీలో పాల్గొన్న ప్రతీ మహిళకు కన్సలేషన్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం మహిళల ప్రతిభను ప్రోత్సహించడమే కాకుండా, సమాజంలో ఐక్యతను, సాంస్కృతిక విలువలను మరింత బలపరిచిందని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, పండు నేత, రాజశేఖర్ రెడ్డి, గురువారావు, రామచంద్రం, రాజయ్య, శరత్ చంద్రా రెడ్డి, నాగి రెడ్డి, జలంధర్ రెడ్డి, సోమయ్య, బుచ్చయ్య, అరుణ్ వెంకట్ రెడ్డి, కాలనీ నివాసులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# జీవిత బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### – జీవిత భీమా కుటుంబ రక్షణ - రూ. 2 లక్షల జీవితం బీమా కవచం చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం - బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి



**షాబాద్ జనవరి 10( ప్రజాజ్యోతి)**ప్రధాన మంత్రి జీవిత భీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండ లంలోని కొమరబండ గ్రామంలో ప్రధాన మంత్రి జీవిత భీమా చేసుకున్న పత్రాలను వారు లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడు తూ ... ప్రధాన మంత్రి జీవన జ్యోతి యోజన 2015లో ప్రారంభి ంచ బడింది. ఇది భారతదేశంలో ప్రధానంగా ఆర్థికంగా కరువైన ప్రజలకు జీవిత బీమా కవ చం అందించడానికి రూపొందించబడింది. 18 నుండి 50 సంవత్సరాల మధ్య ఉన్న వ్యక్తులు, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన 18 నుండి 70 సం వత్స రాల మధ్య ఉన్న వ్యక్తులు ఈ పథకాలను చేసుకోవచ్చని తెలిపేరు. షాబాద్ మండలములోని అన్ని గ్రామాలలో క్యాంపు నిర్వహిచి చేయించబడునని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు . ఈ కార్యక్రమం బీజేపీ ఆంధ్యక్షులు మనయ్య బీజేపీ సీనియర్ నాయ కులు రాము, రమేష్, ఉప సర్పంచ్ శేఖర్, గంధం రమేష్, ధర్మ బిక్షం, మాణి క్యం, భావదీష్, నరమోని వెంకటయ్యా, అనీల్, ప్రేమ్, బుగ్గరాములు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా ఎంసీ పల్లి లో ముగ్గుల పోటీలు

### - మాజీ ఉప సర్పంచ్ వంగ వెంకటరమణ రెడ్డి



**శామీర్ పేట్, జనవరి 10,(ప్రజాజ్యోతి)** సంక్రాంతి పండుగ సందర్బంగా మూడుచింతలపల్లి మున్సిపల్ కార్యాలయం ముందు సోమవారం ఉదయం 10గంటలకు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు మూడుచింతలపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ వంగ వెంకటరమణ రెడ్డి తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..సంక్రాంతి పండుగపూట మహిళలను ఉత్తేజపరిచేందుకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేస్తూ,మహిళల్లోని సృజనాత్మకతను వెలికితీయడం కోసం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి, గెలుపొందిన ఆడపడుచులకు మొదటి, రెండొవ, మూడవ బహుమతులు అందజేస్తానని ఆయన తెలిపారు. మండల స్థాయిలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ ముగ్గుల పోటీలకు మహిళలు ప్రతీ వార్డు నుండీ అధిక సంఖ్యలో పాల్గొని తెలుగింటి సంక్రాంతి పండుగ సంబురాలు ఘనంగా జరుపుకోవాలని కోరారు.

## యువత క్రీడలో రాణించాలి మాజీ ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య



**షాబాద్ జనవరి 10(ప్రజాజ్యోతి)**సంకేపల్లి గూడగ్రామ పంచాయతీ పరిదిలోని సంకేపల్లి గూడ ు శేరిగూడ గ్రామాలతో కలిపి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమము గ్రామ సర్పంచ్ శ్రీ. లావణ్య చెన్నయ్య ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ కుమ్మరి దర్శన్ , కాల్వ శ్రీనివాస్ రెడ్డి, కాల్వ జగదీశ్వర్ రెడ్డి, కుమ్మరి శివ రాములు, మామిడి సత్యనారాయణ రెడ్డి, మలాపురం జంగా రెడ్డి, నలాపురం వెంకట్ రెడ్డి, చెవుల వెంకటయ్య, కోగూరి శివలింగం గౌడ్, సోలిపేట రాఘవేందర్ గౌడ్, క్రికెట్ టీమ్ 1.రవిగౌడ్, 2. రాజశేఖర్ గౌడ్, 3, విష్ణు గౌడ్, 4. సన్‌షైన్ రెడ్డి, మరియూ టోర్నమెంట్ సమన్వయ కర్తలు 1. నరేందర్ గౌడ్, శివ కృష్ణ గౌడ్, కుమ్మరి నవీన్, కృష్ణ గౌడ్ మరియు క్రీడా కారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు



**మహేశ్వరం, జనవరి 10,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ రావిరాల ఈసీటీలో సుజెన్ మెడికేర్ తయారీ కేంద్రం ప్రారంభోత్సవానికి విచ్చేసినశాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ని మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు.సుజెన్ మెడికేర్ తయారీ కేంద్రం కంపెనీ సంబంధించిన పార్ట్నర్ బోద యాదగిరి రెడ్డిని పాశం నరసింహారావు శుభాకాంక్షలు తెలిపారు.పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెద్ద పెద్ద కంపెనీలను తీసుకోచ్చి గ్రామాలలో ఉన్న యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని మహేందర్ రెడ్డి అన్నారు. స్థానిక ప్రజలు నిరుద్యోగులు ఇలాంటి కంపెనీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మల్కాపూర్ లో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ


**చేవెళ్ల జనవరి 10(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని మల్కాపూర్ వార్డులో అయ్యప్ప స్వాములు ఇరుముడి పూజ మహా పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి ఎంతో వైభోపేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.



.శరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మల్కాపూర్ మార్మోగింది.ఈ మహ పడిపూజ మహొత్సవానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, శ్రీకాంత్, యాదిరెడ్డి, స్వామి నరేందర్ గౌడ్, అయ్యప్ప స్వామి భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మియాపూర్ మక్త మహబూబ్ పేట్ అక్రమణాలపై హైడ్రా అధికారుల చర్యలు

### - మియాపూర్ మక్త మహబూబ్ పేట్ సర్వేనెంబర్ 44 లో హైడ్రా అధికారులు ఫెన్సింగ్



**శేరిలింగంపల్లి, జనవరి 10 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధిలో మక్త మహబూబ్ పెట్ లో సర్వేనెబర్ 44 లో ఆక్రమించిన ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు చర్యలు చేపట్టి సర్వే నంబర్ చుట్టుతా పెన్సింగ్ నిర్మించారు. ఈ స్థలంపై గత కొన్నాళ్లుగా వివాదాలు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేశారని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సబ్ రిజిస్టర్ ని అప్పుడే సస్పెండ్ చేశారు. అంతేకాకుండా సబ్ రిజిస్టర్ పై పీడీ యాక్ట్ చేయాలని ఆయన ఆదేశించినట్లు వినికిడి. ఇదే సర్వే నంబర్ ప్రభుత్వ భూమి కబ్జాకు గురి అవుతున్నట్లు హైడ్రా అధికారులకు ప్రజావాణికి గతంలో కూడా ఫిర్యాదులు వచ్చాయని వారు తెలిపారు. ముక్త మహబూబ్ పేట్ సర్వేనెంబర్ 44 లోని ప్రభుత్వ భూమికి సంబంధించి అక్రమ రిజిస్ట్రేషన్ లతో సంబంధిత సబ్ రిజిస్టార్ పై సస్పెన్షన్ కు సంబంధించి అనేక వార్తలతో హైడ్రా అధికారులు మరోసారి విచారణ చేపట్టారు. తప్పుడు పత్రాలతో అక్కడ 43 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు ప్రయత్నాలు జరుగ ుతున్నట్లు నిర్ధారించుకున్న హైడ్రా సర్వే నంబర్ 159 లోని భూమి పత్రాలతో సర్వే నంబర్ 44 లోని ప్రభుత్వ భూమిలో ఎకరానర వరకు కబ్జా చేసిన ఇమ్రాన్ అనే వ్యక్తి పై ఇప్పటికే కేసు నమోదు చేసింది. మొత్తం మహబూబ్ పేటలో స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా అధికారులు ఫెన్సింగ్ వేశారు. అదేవిధంగా ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ ప్రభుత్వ బోర్డులు పెట్టారు. ఎవరైనా సరే ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని హైడ్రా అధికారి రంగనాథన్ తెలిపారు.

# గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**గ్రామంలో ఎక్కడ చెత్త లేకుండా చూడాలి**

**గ్రామంలో రోడ్లకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించిన**

**రామచంద్రగూడ సర్పంచి దేవి తవుర్య నాయక్**

**ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్**

**సర్పంచ్ తనయుడు దేవేందర్ నాయక్**

**మహేశ్వరం, జనవరి 10,(ప్రజా జ్యోతి)**రామచంద్రగూడ గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామచంద్రగూడ సర్పంచి దేవి తవుర్య నాయక్,ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్,సర్పంచ్ తనయుడు దేవేందర్ నాయక్ అన్నారు. మహేశ్వరం మండలం రామచంద్రగూడ గ్రామంలో ఎక్కడ చెత్తా చెదారం లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని లక్ష్యంతో రామచంద్రగూడ సర్పంచి దేవి తవుర్య నాయక్ తోపాటు ఉప సర్పంచ్ పాలకవర్గం కలిసి గ్రామంలో రోడ్డు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. అదేవిధంగా గ్రామంలో ఎక్కడ చెత్తాచెదారం లేకుండా చూడాలని గ్రామ ప్రజలకు కూడా ఇష్టాను సారంగా చెత్త వేయకుండా ఒకే చోట వేయాలని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి రోగాలు రాకుండా ఉంటాయని సర్పంచ్, ఉప సర్పంచ్ తెలిపారు. రామచంద్ర గూడ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తామని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న



పరిష్కారం చేస్తామని సమస్యలు లేని గ్రామగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని సర్పంచ్ దేవి తవుర్య నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రామచంద్రగూడ సర్పంచి దేవి తవుర్య నాయక్, ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్, మాజీ ఎంపీటీసీ వెంకటేష్ గౌడ్, సర్పంచ్ తనయుడు దేవేందర్ నాయక్, సేవియా నాయక్, అభిలాష్ కుమార్ గౌడ్, రవికుమార్, శంకర్ నాయక్, శీను, చాన్ పాషా, మాంగ్య నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్‌లో భాగస్వాములు కావాలి

### - బిట్స్ పూర్వ విద్యార్థులకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి ఆహ్వానం

**సోమాజిగూడ, జనవరి 10(ప్రజాజ్యోతి) :** కొత్త సాంకేతికతలపై రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తున్న చొరవను వివరిస్తూ.. ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు బిట్స్ పిలానీ అంతర్జాతీయ పూర్వ విద్యార్థుల బృందంతో మాట్లాడారు. హైదరాబాద్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ప్రపంచ స్థాయి కేంద్రంగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వంతో చేతులు కలపాలని ఆయన వారిని కోరారు. బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్) పిలానీ ఆధ్వర్యంలో జరిగిన 'బీజీఎమ్ణ 26 సమ్మేళనం రెండో రోజు కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు పెన్సాండో సిస్టమ్స్ కో-ఫౌండర్ ప్రేమ్ జైన్, బీజీఎం 2026 చైర్‌పర్సన్ అనిత సాకురు, మ్యాప్‌మై ఇండియా ఫౌండర్, ఛైర్మన్ రాకేష్ వర్మ, బీజీఎం 2026 చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మయూర్ పట్నాల పాల్గొన్నారు. రాష్ట్ర దార్శనికతకు బిట్సియన్ ప్రవాసుల నైపుణ్యం ఒక చోదక శక్తిగా పనిచేస్తుందని , ఇక్కడి ఆవిష్కరణల వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు.ఆదిత్య బిర్లా గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ కుమార్ మంగళం బిర్లా వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొని "బిట్సియన్



స్పిరిటు గురించి, వేగంగా మారుతున్న సాంకేతిక విప్లవ కాలంలో నైతిక నాయకత్వం ఆవశ్యకత గురించి ప్రసంగించారు. ఈ సంస్థ వారసత్వం కేవలం విద్యా నైపుణ్యం మీద మాత్రమే కాకుండా, ఇక్కడి పట్టభద్రుల స్థితిస్థాపకత, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమను తాము మలుచుకునే సామర్థ్యంపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు.

# రామచంద్ర గూడ గ్రామంలో విద్యుత్ సమస్య లేకుండా కృషి చేస్తా

**- రామచంద్రగూడ గ్రామంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయించిన**
**- రామచంద్రగూడ సర్పంచి దేవి తవుర్య నాయక్**
**- ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్**
**- సర్పంచ్ తనయుడు దేవేందర్ నాయక్**



**మహేశ్వరం, జనవరి 10,(ప్రజా జ్యోతి)**రామచంద్ర గూడ గ్రామంలో విద్యుత్ సమస్య లేకుండా కృషి చేస్తానని రామచంద్రగూడ సర్పంచి దేవి తవుర్య నాయక్,ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్సర్పంచ్ తనయుడు దేవేందర్ నాయక్ అన్నారు.మహేశ్వరం మండలం రామచంద్రగూడ గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలకు ఇబ్బంది లేకుండా వెంటనే నూతన ట్రాన్స్ఫార్మర్ను రామచంద్రగూడ సర్పంచి దేవి తవుర్య నాయక్ ఏర్పాటు చేయించారు. రామచంద్రగూడ గ్రామంలో విద్యుత్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడకుండా ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తామని సర్పంచ్ తెలిపారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని అన్నారు.గ్రామ ప్రజలకు అండగా ఉంటూ గ్రామ సమస్యలను పరిష్కారం చేస్తామని ఎలాంటి సమస్యలు ఉన్న గ్రామ ప్రజలు మా దృష్టికి తీరుస్తారావాలని సర్పంచ్ దేవి తవుర్య నాయక్ సూచించారు.ఈ కార్యక్రమంలో రామచంద్రగూడ సర్పంచి దేవి తవుర్య నాయక్, ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్, మాజీ ఎంపీటీసీ వెంకటేష్ గౌడ్, సర్పంచ్ తనయుడు దేవేందర్ నాయక్, సేవియా నాయక్, అభిలాష్ కుమార్ గౌడ్, రవికుమార్, శంకర్ నాయక్, శీను, చాన్ పాషా, మాంగ్య నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు

**- పేదల అభ్యున్నతి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతర కృషి**
**- టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి**



**బోయిన్ పల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి):**పేదలు, మధ్యతరగతి ప్రజల అభివృద్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పని చేస్తోందని టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి స్పష్టం చేశారు. ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.శనివారం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ షేర్ గల్లీలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ దండుగుల అమూల్యతో కలిసి దండుగుల యాదగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేద ప్రజల కు బియ్యం, కూరగాయలను పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. మల్కాజ్గిరి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదినం సందర్భంగా హస్మత్పేట్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జన్మదిన కేక్ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో నాయకులు సహాయిన్షా, సందీప్, కనకరాజు, ఆనంద్, సంతోష్, అమ్జద్, ముస్తఫా ఆలీ, సలీం, శ్రీరాములు, కుంటయ్య, గోపాల్, బాబు, మోహన్, గౌస్, అక్రమ్, సాదత్, షబీర్, అస్లాం పాషా, ప్రవీణ్, రాజు, వసీం, సమీ, విజయలక్ష్మి, జ్యోతి, సబా, శ్రావణి, ప్రీతి, రోహిణి, సల్మా పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత కార్యక్రమాలపై అవగాహన

**ఈ నెల 13 నుండి 24 వరకు భద్రత కార్యక్రమాలు**
**సిఐ నందీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన**
**పాల్గొన్న సర్పంచులు, ఉపసర్పంచ్ లు**



**యాచారం, జనవరి 10 (ప్రజాజ్యోతి):** ఈ నెల 13 నుండి 24 వరకు జరగనున్న రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులతో సిఐ నందీశ్వర్ రెడ్డి శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, దొంగతనాల నివారణ చర్యలు, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. రహదారుల్లో రోడ్డు భద్రత నియమాలు పాటించడం వల్లే వాహనదారులు సురక్షితమైన గమ్య స్థానాలకు చేరుకుంటారని సిఐ చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణయే ధ్యేయంగా పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. రహదారి భద్రతా కార్యక్రమానికి సహకరించాలని సూచించారు. రహదారి భద్రతా కార్యక్రమానికి సంబంధించి, సంబంధిత గ్రామ పంచాయతీల సర్పంచులం ఓదరూ ముందుకు వచ్చి, తమ గ్రామాలలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడానికి తమ సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీ రామ కోటి గీతా జ్ఞాన యజ్ఞం

**లిక్కి శివారెడ్డి ఆధ్వర్యంలో యజ్ఞం**
**పాల్గొన్న సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్**





**యాచారం, జనవరి 10 (ప్రజాజ్యోతి):** ప్రజల్లో భక్తుల్లో భక్తి భావం సంతరించుకోగా జన సందోహం నడుమ శ్రీరామ కోటి గీత జ్ఞాన యజ్ఞం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నక్కర్త మేడిపల్లిలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద శనివారం దేవాలయ కమిటీ చైర్మన్ కలకొండ బీరప్ప, వైస్ చైర్మన్ జమ్మ గుండాలు ఆధ్వర్యంలో లిక్కి శివారెడ్డి నిర్వహించిన 104 వ శ్రీ రామ కోటి గీతా జ్ఞాన యజ్ఞం నిర్వహించారు. శ్రీ రామునిపై భక్తితో, ఏకాగ్రతతో శ్రీ రామ జపించడం ద్వారా మానసిక ప్రశాంతత, ఏకాగ్రతతో పాటు జ్ఞానాన్ని ఆధ్యాత్మిక ప్రయోజనాన్నీ పెంపొందించుకోవచ్చు అని వేద పండితులు చెప్పారు. అనంతరం 2026 కొత్త ఏడాది కాలమానిని ఆవిష్కరించారు. యజ్ఞంలో సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్, ఉపసర్పంచ్ దెంది మధుకర్ రెడ్డి, వంగూరి జంగయ్య, మాజీ సర్పంచ్ ఎరుకల బాల రాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ మోటె శ్రీశైలం, జమ్మ మహేష్, మాజీ ఉపసర్పంచ్ సిందం కృష్ణ వివిధ పార్టీల నాయకులు, భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేటి యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించాలి

**- కందుకూరు ప్రీమియర్ లీగ్ సీజన్ సెవెన్ టోర్నమెంట్ ను ప్రారంభించిన**
**- కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు**



**మహేశ్వరం,కందుకూరు, జనవరి 10,(ప్రజా జ్యోతి)**నేటి యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించాలని కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలో కందుకూరు ప్రీమియర్ లీగ్ సీజన్ సెవెన్ టోర్నమెంట్ ను కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు ప్రారంభించారు. కందుకూరు గ్రామంలో కందుకూరు ప్రీమియర్ లీగ్ సీజన్ సెవెన్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు ఉపసర్పంచి సొడోఫ్ వెంకటేష్ మమత, వార్డు మెంబర్లు కందుకూరు గ్రామ పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కందుకూరు ప్రీమియర్ లీగ్ సీజన్ సేవను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు యువకులు చెడు దారిలో తిరగకుండా సమయం దొరికినప్పుడల్లా ఇలాంటి ఆటల కార్య కమాల్లో పాల్గొని మంచిదారిలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిమ్మ రాజశేఖర్ రెడ్డి, కందడి నరసింహ మోటి రమేష్, గాండ్ల ప్రశాంత్ కందుకూరు గ్రామ అధ్యక్షులు గాదె కుమార్, సుదర్శన్ గాదె రవీందర్ ఉమాకాంత్ రెడ్డి తాళ్ల కార్తీక్ , మన్నెజయేందర్, సురసాని చందు, రాయి కంటి శేఖర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నేడు ప్యాలెస్‌లో సాధన సమావేశం

## - సికింద్రాబాద్ పేరుతో మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి: తలసాని



**బోయిన్ పల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ పేరుతో ప్రత్యేక మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఉదయం 10.30 గంటలకు సికింద్రాబాద్‌లోని లీ ప్యాలెస్లో సమావేశం నిర్వహిస్తున్నట్లు లష్క ర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ శనివారం ఒక ప్రకట నలో తెలిపారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్య క్షత వహించనున్నారని వెల్లడి ంచారు.ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్న హైదరాబాద్--సికింద్రాబాద్ జంట నగరాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని ఆయన పేర్కొ న్నారు. నగర విభజనలో భాగంగా ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయనున్న మున్సిపల్ కార్పొరేషన్‌లలో సికింద్రాబాద్ పేరుతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .కార్పొ ్రేషన్ సాధన కోసం నిర్వహించే ఈ సమావేశానికి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజ కవర్గ పరిధిలోని నియో జకవర్గాల ప్రజాప్రతినిధులతో పాటు, కంటోన్మెంట్ నియోజక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వ్యాపార, వాణిజ్య, కార్మిక, కుల, ఉద్యమ సంఘాల ప్రతినిధులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఉద్యమానికి మద్దతు తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కొత్తపల్లి పాఠశాల విద్యార్థి సాయి అర్చన జాతీయస్థాయికి ఎంపిక

## - సైన్స్ ఫెయిర్ టెక్నాలజీ గైడ్ టీచర్ జి.రవికుమార్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి)** జనవరి 10 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన బడుగు బలహీన వర్గాల నుంచి వచ్చిన సాయి అర్చన సైన్స్ ఫెయిర్ టెక్నాలజీలో జరిగిన పోటీలో రాష్ట్రస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది.ఎమర్జింగ్ టెక్నాలజీ అని తీమ్ విభాగంలో" విండ్ అండ్ సోలార్ బేసిడ్ ప్యాడి హార్వెస్టర్ అనే ప్రాజెక్టు జడ్.పి.హెచ్.ఎస్ కొత్తపల్లి పాఠశాలలో చదువుతున్న బి.సాయి అర్చన 9వ సీనియర్ విభాగంలో తృతీయ బహుమతి సాధించి జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది. మొన్న జరిగిన 7, 8, 9 తేదీలలో రాష్ట్రస్థాయిలో జరిగిన సైన్స్ ఫెయిర్ కామారెడ్డి జిల్లాలో నిర్వహించగా 33 జిల్లాల నుంచి బాల వైజ్ఞానిక్ ప్రదర్శిని సైన్స్ ఫెయిర్కి వచ్చిన 500కి పైగా ప్రాజెక్టులతో పోటీపడి జాతీయస్థాయికి తృతీయ బహుమతి గా అర్హత సాధించింది.

**ప్రాజెక్టు వివరాలు:**

విండ్ అన్డ్ సోలార్ బేస్డ్ ప్యాడి హార్వెస్టర్ను చిన్న సన్న కారు పేద రైతులు వరి పంట నాటిన తర్వాత పంటను కోయడానికి పెద్ద పెద్ద హార్వెస్టర్ల యొక్క ఖర్చులు భరించలేక సొంతంగా చేసుకోలేక ఖర్చుల భారాలు ఎక్కువై అప్పులపాలై కుటుంబ భారాన్ని మోయలేక కష్టాలు పాలైన వారి తల్లిదండ్రులను చూసినటువంటి విద్యార్థి తన పాఠశాలలో చదువుతున్నటువంటి భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీ జి రవికుమార్ గారితో తన సమస్యను చెప్పుకోగా తన ఆలోచనలకు అనుగుణంగా రవికుమార్ గారి ప్రోత్సాహంతో విద్యార్థి సాయి అర్చన పేద రైతులు ఒకటి రెండు మూడు ఎకరాలు ఉండేటటువంటి రైతులు సులభంగా తమ పొలం నుంచి వరి పంటను కలెక్ట్ చేసుకునేటటువంటి యంత్రాన్ని రూపొందించడం జరిగింది. లేకుండా తమ పంటచేళ్ళ నుండి వరిని సులభంగా హార్వెస్ట్ చేసుకోవచ్చు. అదే విధంగా పెద్దపెద్ద యంత్రాలు వెళ్లలేని పొలాలకు కూడా సులభంగా చేరుకుని తక్కువ స్పేస్ ఆక్రమించేటట్లు మరియు తేలికగా ఉండేటట్లు చిన్నపిల్లలు కూడా దీనిని నడపగలిగేటట్లు రూపొందించడం జరిగింది. అంతేకాక ఈ యంత్రము సైకిల్ కు గాని బైక్ కు గాని ట్రాలీ బండిలా కట్టుకొని పొలానికి కానీ, మార్కెట్ యార్డ్కు కానీ రైస్ మిల్లుకు గాని సులభంగా తీసుకొని వెళ్లేటట్లు రూపొందించడం జరిగింది. అంతేకాక ఈ యంత్రము మల్టీపర్పస్ గా వ్యవసాయ పనుల్లో ఉపయోగించేటట్లు రూపొందించడం జరిగింది. దీని ద్వారా వ్యవసాధారులకు భారీగా ఖర్చులు తగ్గించి ఆర్థిక సుస్థిరతను పెంచి ఆత్మహత్యలను నివారించడమే తన ధ్యేయమని విద్యార్థి చెబుతుంది. ెపాఠశాల ఉపాధ్యాయులు ఈ కోటి రెడ్డి గారు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థి బి.సాయి అర్చనను మరయు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు జి రవికుమార్ గార్లను అభినందించడం జరిగింది. కొత్తపల్లి గ్రామస్తులు తమ విద్యార్థి సాధించిన ఘనతను మరియు ఉపాధ్యాయుడు రవికుమార్ ను అభినందించడం జరిగింది.

# నాగోల్ ఘనంగా ఆటోమోటివ్ కియాలో ఆల్-న్యూ కియా సెల్టోస్ ఆవిష్కరణ

## - ఈటల రాజేందర్

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** నాగోల్‌లోని ఆటోమోటివ్ కియా షోరూమ్‌లో ఆల్-న్యూ కియా సెల్టోస్ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ నాయకులు, మల్కాజ్‌గిరి ఎంపీ, తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ ఈటల రాజేందర్ హాజరై వాహనాన్ని అధికారికంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఆటోమోటివ్ మాన్యుఫ్యాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజీవ్ సంఘ్వీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజీవ్ సంఘ్వీ మాట్లాడుతూ, భారతదేశంలో కియా యొక్క అతిపెద్ద భాగస్వామి అయిన ఆటోమోటివ్ కియా నిలవడం, శుభ పరిమాణం, నాణ్యత మరియు కస్టమర్ కేంద్రిత దృక్పథంపై మా దీర్ఘకాలిక నిబద్ధతను స్పష్టంగా ప్రతిబింబిస్తోంది. ప్రపంచ స్థాయి ఉత్పత్తులు మరియు ఎల్లప్పుడూ ఉత్తమ శ్రేణి యాజమాన్య అనుభవాన్ని మా వినియోగదారులకు అందించడంపై ఏఎంపిఎల్ గ్రూప్ నిరంతరం దృష్టి సారిస్తోంది. గ్లోబల్ కే3 ప్లాట్‌ఫారమ్, ఆకర్షణీయమైన డిజైన్, ఆధునిక భద్రతా మరియు డిజిటల్ ఫీచర్లతో కూడిన ఆల్-న్యూ సెలటోస్ ఈ ప్రయాణాన్ని మరింత బలోపేతం చేయడానికి సిద్ధంగా ఉంది."బిగ్గర్, బోల్డర్ మరియు ప్రోగ్రెసివ్ డిజైన్‌తో రూపొందిన ఈ మిడ్-ఎస్యూవీ, భారతదేశంలో తొలిసారిగా ప్రవేశపెట్టిన కియా గ్లోబల్ కె3 ప్లాట్‌ఫాంపై నిర్మించబడింది. సెగ్మెంట్‌లో



ముందం జలో ఉన్న పరిమాణాలు, కియా 'ఆపోజిట్ యునైటెడ్ డిజైన్ తత్వం, 30 అంగుళాల ట్రినిటీ పానోరమిక్ డిస్‌ప్లే, ప్రీమియం బోస్ ఆడియో మరియు ఏ డి ఏ ఎస్ లెవల్ 2 భద్రతా ఫీచర్లు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి.రూ10.99 లక్షల ఎక్స్-షోరూమ్ ప్రారంభ ధరతో అందుబాటులోకి వచ్చిన ఆల్-న్యూ కియా సెల్టోస్, ఆధునిక టెక్నాలజీతో పాటు మెరుగైన భద్రత, ప్రీమియం డ్రైవింగ్ అనుభవాన్ని కోంకునే వినియోగదారులను ఆకట్టుకుంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో ఎండి జీఎం సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు

# మహేశ్వరం తుమ్మలూరు రోడ్డు సమస్య గురించి చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి కలిసిన తుమ్మలూరు సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణ



**మహేశ్వరం, జనవరి 10,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం తుమ్మలూరు రోడ్డు సమస్యను పరిష్కారం చేయాలని కోరుతూ తెలంగాణ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిని తుమ్మలూరు సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరారు .మహేశ్వరం మండల కేంద్రం నుంచి తుమ్మలూరు గేట్ వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమై మూడు సంవత్సరాలు గడిచినా తుమ్మలూరు గ్రామం నుండి తుమ్మలూరు గేటుకు వెళ్లే మార్గంలో ఆఫ్ కిలోమీటర్ రోడ్డు పనులు నిలిపి వేయడంతో ప్రజలకు నిత్యం రాకపోకలకు చాలా ఇబ్బందిగా మారింది వర్షం పడితే చాలామంది వాహనదారులు టూ వీలర్ బండి స్కిట్ అయి కిందపడడం జరుగుతొందని వర్షాకాలం వస్తే ముందుగా గుర్తుకొచ్చేది టూవీలర్ వాహనదారులకు తుమ్మలూరు మాౖ తమే అని ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బ ందులు ఎదుర్కొంటున్నారని,ఈ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో నూతన గ్రామ సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణ తెలంగాణ రోడ్డు డెవలప్‌మెంట్ కాంర్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి కి కలవడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అండాలు కృష్ణ మాట్లాడుతూ అసంపూర్ణంగా ఉన్న ఈ రోడ్డు పూర్తిగా గుంతలమయి ందని, వాహనాల రాకపోకల సమయంలో తీవ్ర దుమ్ము వల్ల ప్రయాణికులు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల భద్రత దృష్ట్యా తుమ్మలూరు రోడ్డు పనులను తక్షణమే పూర్తి చేయాలని సర్పంచ్ కోరారు.గ్రామ ప్రజల సమస్యను అర్థం చేసుకున్న చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో మాట్లాడి సంక్రాంతి పండగ అనంతరం పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులను తిరిగి ప్రారంభించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్నారు.గ్రామ సర్పంచ్ గా గెలిచిన రోజు నుంచే వివిధ అభివృద్ధి చేపడుతూ, ఇప్పుడు జటిలమైన రోడ్డు సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న గ్రామ సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణ గ్రామ ప్రజలు హర్షం వ ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు గ్రామ ప్రజలు,యువకులు పాల్గొన్నారు.

# గంగారం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

## - గ్రామ ప్రజలకు సేవ చేయడమై నా లక్ష్యం
## - సర్పంచుల చైతన్య సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న
## - గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్

**మహేశ్వరం, జనవరి 10,(ప్రజా జ్యోతి)** గంగారం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ అన్నారు. రంగారెడ్డి జిల్లా సర్పంచుల చైతన్య సదస్సు కార్యక్రమంలో మహేశ్వరం మండలం గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని గంగారం గ్రామాన్ని అన్ని గ్రామాల కన్నా ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యం అని సర్పంచ్ దేవేందర్ నాయక్ అన్నారు. గ్రామ ప్రజలు నాపై నమ్మకం విశ్వాసంతో గెలిపించిన ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు లేకుండా గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని అలాగే గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజ్, వాటర్,స్ట్రీట్ లైట్లు నా మౌలిక వసతులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తానని సర్పంచ్ దేవేందర్ నాయక్ అన్నారు. గత రెండు సంవత్సంాలుగా సర్పంచులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ఇక నుండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు అండగా ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని సర్పంచ్ దేవేందర్ నాయక్ అన్నారు.



